


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 41 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 11, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


- అధికారుల అబద్దాలకు హద్దులు లేకుండా పోతున్నాయి
- పైసల సంపాదన కోసం ఉరుకులాడుతున్నారు
- విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్న రాజకీయ నాయకులు
- ప్రభుత్వాధికారులే పైసల వసూళ్లదారులు !
- పేద ప్రజలను సతాయించుకు సంపుతున్నారు
- పైసల సంపాదన కాడ ఒకని కన్న మరొకడు ఉరుకులాడుతూ పనిచేస్తున్నారు
- లక్షల కొద్ది వసూళ్లకు పాల్పడుతూ పనులు చేస్తున్నారు
- ఏ శాఖలో చూసిన అవినీతి పరులదే రాజ్యం
- సొంత వ్యవస్థలకు శాపగ్రస్తుల మారుతున్నారు
- పైసా సంపాదన అనేసరికి ప్రాణాలను సైతం కోసుకుంటున్నారు ౧
- డాక్టర్ బరిగెల శివ




# సచ్చేదాక సతాయించుడే !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రభుత్వాధికారుల భరితెగింపు తనం సామాన్య ప్రజల జీవితాలను శాసిస్తుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు ఒకరిని మించి మరొకరు అబద్దాలకు ఎగబడుతున్నారని ఎద్దేవ చేశారు. తాగుబోతులకు వ్యభిచారులకు మంది కొంపలు ఆర్పే వాళ్లకు యదేచ్చగా పనులు జరుగుతున్నాయని సామాన్య ప్రజలను వాళ్ల పనులను దూరం పెడుతూ ప్రభుత్వాధికారులు అంటి ముట్టినట్టుగా ఉండటం వల్ల ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాల విలువలు శిథిలావస్థకు చేరిపోతున్నాయన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సామాన్యులకు పని జరగాలంటే చచ్చేదాకా సతాయించే విధంగా తిప్పుకుంటున్నరే తప్ప ఏ ఒక్కడు సకాలంలో పనిచేసి సాయపడదామన్న సోయి లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం తరపున స్థాయికి మించిన జీతాలను పొందుకుంటూనే లంచాలకు మరుగుతూ అవినీతికి మరుగుతూ అక్రమాలకు మరుగుతూ సొంత ప్రభుత్వ వ్యవస్థను నాశనం చేసే వరకు నిద్రపోలేని విధంగా జీవిస్తున్నారన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలబడండని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం పేద ప్రజలను అట్టడుగున తొక్కేవరకు నిద్ర కూడా పోకుండా నటిస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు రాజకీయ నాయకుల కుటుంబీకులు నెలవారీగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల వద్ద చందాల రూపంలో విచ్చలవిడిగా డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయన్నారు. సామాన్య ప్రజలు అధికారులకు డబ్బులు పెట్టుకోలేక వాళ్లకు నిజాయితీగా న్యాయం జరగాల్సిన పనుల్లో కూడా తీవ్రంగా అన్యాయం సంభవింప జేయబడుతూ తీవ్రమైన మానసిక వేదనలు పడుతూ కొన్నిచోట్ల కోమల్లోకి పోతున్నారన్నారు. అధికారుల వేధింపులు పెరిగిపోతుండడం రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వ అధికారులకు వత్తాసు పలుకుతుండడం వల్ల సామాన్య ప్రజలను ప్రభుత్వ అధికారులు సతాయించడానికి సునాయాసమైన మార్గాలు ఎంచబడు తున్నాయన్నారు. పేద ప్రజల డబ్బులు తినడానికి సిగ్గు శరం సంపుకొని బతుకుతున్న అధికారులు ఆస్తుల సంపాదననే గురి పెట్టుకొని ఉద్యోగాలు చేస్తున్నారు తప్ప సాధారణ ప్రజలకు సాయం చేద్దామన్న ఇంకిత జ్ఞానం ఏమాత్రం లేకుండా పోతుందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో కిందిస్థాయి నుండి మొదలుకొని పై స్థాయి వరకు సిండికేట్ బ్యాచ్లుగా తయారై ప్రజల సొమ్మును పంచుకుంటున్నారన్నారు. నిజాయితీపరులమని చెప్పుకుంటున్న అధికారులు అక్రమ ఆస్తులకు కుబేరులుగా అవినీతి ఆస్తిదారులకు మూలసూత్రకర్తలుగా ఎదుగుతున్నారన్నారు. అందరు నిజాయితీపరులైతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు ఇంతలా ఎందుకు

- మిగతా 2లో..



## రైతులకు భారీ వరం రైతుభరోసాకు రూ.18 వేల కోట్లు

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క 202526 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లుగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి వ్యవసాయ రంగం, రైతులు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ కేంద్రిత ఆలోచనతో రూపొందించిన బడ్జెట్‌గా ఇది నిలిచింది. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "రైతే రాష్ట్రానికి వెన్నెముక. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అనే ఆలోచనతో ఈ బడ్జెట్‌ను రూపొందించామని

- మిగతా 4లో..




2

## ఆ రెండు పథకాలను ఈ నెల 12న ప్రారంభించనున్న సీఎం

## సీబీఐ వలలో సీపీఆర్ఐ జాయింట్ డైరెక్టర్..

రూ.9.5 లక్షల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్



3

## మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకం మానాలి

పర్యావరణాన్ని రక్షించాలి
మంత్రి ధనసరి అనసూయ సీతక్క

5



2

## ఐ-ప్యాక్‌పై ఈడీ దాడులు 'రాజకీయ గూఢచర్యం'

కేంద్రంపై మహువా మొయిత్రా నిప్పులు

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్షాలను భయపెట్టేందుకే సోదాలంటూ ధ్వజం

పార్టీ అంతర్గత సమాచారం దొంగిలించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యను సమర్థించిన టీఎంసీ ఎంపీ



## జర్నలిస్టుల గౌరవానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

అక్రిడేషన్ తగ్గవు..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎవరి గౌరవాన్నీ తగ్గించాలన్న ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని స్పష్టంచేశారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో జీవో252పై 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మంత్రి, సంఘాల నుంచి వచ్చిన సూచనలువిజ్ఞప్తులను పరిశీలించి జీవో 252లో మార్పులు, చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, గతంలో

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# జర్నలిస్టుల గౌరవానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

మొదటి పేజీ తరువాయి

ఉన్న సుమారు 23 వేల అక్రిడేషన్ కంటే ఈసారి ఇంకా ఎక్కువగానే కార్డులు మంజూరు చేస్తామని వెల్లడించారు.అక్రిడేషన్ కార్డుల జారీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందువరుసలో ఉందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేశామని, పలుమార్లు సమావేశాలు నిర్వహించి దేశవ్యాప్తంగా అమలులో ఉన్న నియమ నిబంధనలను పరిశీలించామని చెప్పారు. కొత్త కార్డుల మంజూరులో జాప్యం జరిగినా అది నాణ్యమైన విధానం కోసం మాత్రమేనని స్పష్టం చేశారు. మీడియా కార్డు, అక్రిడేషన్ కార్డు మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదని,అక్రిడేషన్ కార్డుదారులకు అందే ప్రతి ప్రభుత్వ ప్రయోజనం మీడియా కార్డుదారులకూ వర్తిస్తుందని తెలిపారు. సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలు ఖచ్చితంగా సేకరిస్తామని, చార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికెట్ల పరిశీలన కూడా చేస్తామని, దీని వల్ల అసలైన పత్రికలునిజమైన పాత్రికేయులకు న్యాయం జరుగుతుందన్నారు. మండలానికో విలేకరి ప్రాతిపదిక కాకుండా జనాభా ఆధారంగా అక్రిడిటేషన్ల మంజూరు అంశంపైనా ఆలోచిస్తామని చెప్పారు. అక్రిడిటేషన్ కమిటీల్లో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం, అలాగే క్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ, డిజిటల్ మీడియా విభాగాల పాత్రికేయులకు కూడా అక్రిడిటేషన్ సౌకర్యం ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో తొలిసారిగా తెలంగాణలో డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని గుర్తు చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై స్పష్టమైన హామీ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశాన్ని పరిష్కరించి జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమి అప్పగించామని, అనంతరం సుప్రీంకోర్టు అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మళ్లీ మొదలైందన్నారు. అయినా కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం సానుకూలంగానే ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ&పిఆర్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ రెండు పథకాలను ఈ నెల 12న ప్రారంభించనున్న సీఎం

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని మరో కీలక ముందడుగు వేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు, వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారుల అభ్యున్నతి కోసం రూపొందించిన 'భాల భరోసా' మరియు 'ప్రణామం' పథకాలను ఈ నెల 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించనున్నారు. సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టింది.

**దివ్యాంగుల సాధికారతకు రూ.50 కోట్ల కేటాయింపు..**

దివ్యాంగుల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లను కేటాయించింది. ఇందులో భాగంగా రూ.43.22 కోట్ల విలువైన సహాయక పరికరాలను సుమారు 7 వేల మంది అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ పరికరాల్లో రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, ల్యాప్‌టాప్‌లు, వినికిడి యంత్రాలు, మొబైల్ ఫోన్లు ఉన్నాయి. దివ్యాంగుల సహకార సంస్థ ఏర్పాటైన తర్వాత, ఒకే ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిలో నిధులు కేటాయించడం ఇదే తొలిసారి కావడం విశేషంగా నిలుస్తోంది. దివ్యాంగులు స్వావలంబనతో జీవించేందుకు ఇది కీలకంగా దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ప్రణామం వృద్ధుల కోసం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లు..**

వృద్ధుల మానసిక ఉల్లాసం, భద్రత, సంరక్షణ లక్ష్యంగా 'ప్రణామం' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 37 మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, హన్మకొండ జిల్లాల్లో రెండేసి చొప్పున, మిగిలిన 29 జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసే ఈ డే కేర్ సెంటర్లలో లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, టీవీ, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్లు అందుబాటులో ఉంటాయి. లబ్ధిదారులకు ఉచితంగా స్నాక్స్‌తో పాటు వేడి భోజనం అందించనున్నారు. ప్రతి సెంటర్ ఏర్పాటు, నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.12.48 లక్షలు మంజూరు చేసింది.

**బాల భరోసా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది..**

ఐదేళ్లలోపు చిన్నారుల్లో వైకల్యాలను ముందస్తుగా గుర్తించి, సమయానికి చికిత్స అందించాలనే లక్ష్యంతో 'బాల భరోసా' పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అంగన్‌వాడీ టీచర్లు పిల్లలకు ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహిస్తారు. సమస్యలు ఉన్నట్లు గుర్తించిన చిన్నారులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా ఆర్బీఎస్కే (ర్ బి స్ కే) ద్వారా వైద్య పరీక్షలకు పంపిస్తారు. అవసరమైన చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా శస్త్రచికిత్సలు, థెరపీ, పునరావాస సేవలు అందించనుంది. చిన్న వయసులోనే వైకల్యాలను గుర్తించి చికిత్స అందించడం ద్వారా వైకల్య రహిత తెలంగాణను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

**సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు..**

దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల కోసం రూపొందించిన ఈ రెండు పథకాలు రాష్ట్రంలో సామాజిక భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయి.

# బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల కుటుంబానికి అండగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్

వరంగల్, 10 జనవరి 2026 (జై భీమ్ న్యూస్):



వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అన్నమనేని ఉమా తండ్రి తక్కలపల్లి నరసింహారావు శనివారం ఉదయం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న వెంటనే, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు వారి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన ఆమె, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ తరఫున ఎల్లప్పుడూ సీనియర్ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటుందని పేర్కొంటూ, వారి వేదనను పంచుకుని మనోధైర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉషమ్మతో పాటు మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, యువజన విభాగం, సోషల్ మీడియా నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

# సచ్చేదాక సతాయించుడే

మొదటి పేజీ తరువాయి

దిగజారిపోతున్నాయని నిలదీశారు.పేద ప్రజల గోడు వినాలంటేనే ప్రభుత్వ అధికారులు చీదరించుకుంటున్నారన్నారు.సామాన్య కుటుంబాలలో పుట్టి పై స్థాయి వరకు వచ్చామని సభలపై గర్వంగా చెప్పుకుంటున్న అధికారులు కూడా కిందిస్థాయి ప్రజలకు సామాన్య ప్రజలకు నిజాయితీగా సాయం చేయాలనే ప్రతి చోట ముఖం చాటేస్తూ ప్రభుత్వ కార్యాలయాల తలుపులను మూసి వేసుకుంటున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు కావలసిన ఆర్థిక నిధులను మంజూరు చేస్తున్నప్పటికీ వాటిని మింగేస్తున్న అధికారులు సునాయాసమైన మార్గంలో పైసలు సంపాదించడం కోసం అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారని తీవ్రంగా మందలించారు.ప్రజా ప్రతినిధులకు రాజకీయ పదవులపై మక్కువ పెరిగి ప్రజలకు దొరకకుండా తిరుగుతున్నారని ప్రజలందరూ విమర్శలు గుప్పిస్తుండగా ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలలో బినామీదారులను చేతుల్లో పెట్టుకొని బొచ్చెడు వ్యాపారాలు చేస్తున్నారన్నారు.బ్రోకర్ గాళ్ళకు అక్రమంగా వ్యాపారాలు చేసే వాళ్లకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా ఎదురుపడి జరుగుతుందని వాటికి ప్రభుత్వ అధికారులే వకాల్తా పుచ్చుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రభుత్వ సొమ్మును దోచుకోవడానికి వంద రకాల తప్పుడు మార్గాలను ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగిస్తున్నారని వాటన్నిటిని బయటకు పొక్కకుండా ఉండడం కోసం అవినీతి ముఠాలు అక్రమ ముఠాలు తప్పుడు మార్గంలో పైసా వ్యాపారాలు చేసే అధికార సిబ్బంది గ్రూపులుగా ఏర్పడుతున్నారని ఏ ప్రభుత్వ శాఖలో చూసిన ఏళ్ళ మీద లెక్కపెట్టే నిజాయితీపరులైన అధికారులే కనిపిస్తున్నారు తప్ప మిగతా వాళ్లంతా దోపుడు సొమ్ము కోసం దొంగ పనులకు ఎగబడుతున్న అధికారుల వలె పనులు నిర్వహిస్తున్నారని ఆయా కార్యాలయాల్లో సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయంతో పాటు వాళ్ల పనుల పట్ల అధికారులు చేస్తున్న ఆలస్యపు సమయపాలన స్పష్టంగా ఆత్మవివరిస్తుందన్నారు.ఆత్మగౌరవం చంపుకొని పనిచేయడం కన్నా స్వతహాగా ఉద్యోగాల్లో కెళ్లి తొలగిపోవడం బెటర్ అంటూ తెలంగాణ మేధావులు అవినీతి సామ్రాజ్యాలను సృష్టిస్తున్న అధికారులను హెచ్చరిస్తున్నారన్నారు.అవినీతి అధికారుల జీవితాలపై సోషల్ మీడియా విపరీతమైన విమర్శలు గుప్పిస్తుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం వాళ్లకేం సంబంధం లేనట్లుగా అడ్డగోలు పైస సంపాదనకు అలవాటు పడి అవినీతి శాఖా అధికారులకు చిక్కుతున్నారన్నారు.ఉన్నత అధికార హోదాలో కొనసాగే అధికారులు వాళ్లను ఎవరూ పట్టుకోలేరనే ధైర్యంతో బరితెగిస్తూ అధికార హోదాకు తీవ్రమైన మచ్చ చేస్తున్నారు అని విమర్శించారు.వేల సంఖ్యలో ఒక్కరికి దక్కుతున్న ఉన్నత అధికార హోదా ప్రభుత్వ శాఖలకు వన్నెతెచ్చి పెట్టాలి గాని ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను కుల్ల బోడిసేలా తయారుచేస్తున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు ఏమో రాజకీయ నాయకులకు డబ్బులు పెడుతూ పోస్టింగులు తెచ్చుకుంటూ అధికార హోదాలో విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతూ ఇటు ప్రభుత్వ కార్యాలయాలను అటు పేద ప్రజల జీవితాలను తీవ్రమైన నాశనం లోనికి నెట్టేస్తున్నారన్నారు.అధికారుల నిజాయితీ ఏమోగానీ పూటకు 10 అబద్దాలు ఆడుతూ దర్జాగా అధికార కుర్చీలో కూర్చుని చలాయిస్తున్నారన్నారు.ఎలాంటి వ్యాపారాలు చేయకుండానే ప్రభుత్వ కార్యాలయాల సొమ్మును మేస్తూ కొన్నిచోట్ల మిలియన్ బిలినియర్లు లోగా వీళ్లే తయారవుతున్నారని సమాజం తీవ్రంగా విమర్శిస్తుందన్నారు.అధికార హోదాలను వ్యాపార హోదాగా మార్చుకొని పైసల సంపాదన కోసం కసిధీర కకృతి పడుతున్నారని అధికార హోదా వాళ్లకు పెట్టుబడిగా తయారు చేసుకుని వ్యవస్థలను శాసిస్తూ చలామణి అవుతున్నారన్నారు.ప్రతి ఉన్నతాధికారి వెనుక ఏదో ఒక రాజకీయ శక్తి అండను చూసుకొని సాధారణ ప్రజలను వాళ్ల జీవితాలను తీవ్రంగా నాశనం చేస్తున్నారన్నారు.మంచి పని చేసి మంచి పేరు సంపాదించుకుందామనే ఆలోచన నేటి ఉన్నతాధికారులకు ఏమాత్రం లేదని అస్తమానం పైస సంపాదన మీద మోజు తప్ప అధికార వ్యవస్థతో పనిచేయాలని కనీస పరిజ్ఞానం లేకుండా పోతుండడం పట్ల తీవ్రమైన అధికార దుర్వినియోగం కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ అధికారులపై ఎక్కడలేని విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.రాజకీయ నాయకులు ఎన్నికల నామినేషన్ కొరకుదా ఖలాలు చేసిన పత్రాలలో వ్యక్తిగత పుచికత్తులు సమర్పిస్తూ ఎలాంటి ఆస్తులు లేవని చెప్తూనే వందల ఎకరాలకు వేల కోట్ల రూపాయలకు ఎలా పరిగెడుతున్నారని తెలంగాణ ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారన్నారు.వాళ్లకు ఆస్తులు దోచుపెట్టడం కోసం ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ సొమ్మును అక్రమంగా దోచుకుంటూ వాటాల రూపంలో రాజకీయ నాయకులకు కమిషన్లు పంపుతున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన విమర్శలతో కూడిన చర్చ నడుస్తుందన్నారు.కొంతమంది అధికారులు కొంతమంది రాజకీయ నాయకులకు "పాలేరు" లాగా పనిచేస్తున్నారన్నారు. మరికొన్నిచోట్ల రాజకీయ నాయకులకు ఊడిగం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రతిరోజు ఉదయం ప్రభుత్వ కార్యాలయాల కైనా హాజరవుతున్నారో లేదో తెలియదు గాని రాజకీయ నాయకుల ఇండ్లలో విందులకు వినోదాలకు ఆటపాటలకు హాజరవుతూ సలాం కొట్టి హాజరేసుకుంటున్న అధికారులు బోలెడు శాతం కలరన్నారు.అధికారం అడ్డం పెట్టుకొని సామాన్యులను వేధిస్తున్న మూర?బుద్ధి కలిగిన అధికారులారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.చదువుకొని ఉద్యోగాలు సంపాదించుకొని ఉన్నతమైన హోదాలో కొనసాగుతూ ప్రజలకు సేవ చేస్తూ సామాన్యులను ఆదుకోవాల్సిన ప్రభుత్వ ఉన్నతాధికారులు రాజకీయ నాయకుల ఇండ్ల గడప దగ్గర కాపలదారుల్లా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.మనసు చంపుకొని పనిచేయడం కన్నా మానవత్వంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థలకు పేరు తేవడం కోసం సాదారణ ప్రజలకు సాయం చేయండంటూ హెచ్చరించారు.

# అధికారమంటే హోదా కాదూ బాధ్యత అని నిరూపిస్తు ఆదర్శంగా నిలుస్తున్న మంత్రి సీతక్క





మేడారం జై భీమ్ న్యూస్:-

మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ప్రపంచ ప్రసిద్ధ మేడారం మహా జాతరను విజయవంతంగా నిర్వహించాలనే సంకల్పంతో మంత్రి సీతక్క నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. ప్రజల విశ్వాసమే అసలైన అధికారమని భావించే ఆమె, మంత్రి హోదా, ప్రోటోకాల్ లను పక్కనపెట్టి జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో ముందుకు సాగుతున్నారు.మేడారం పరిసరాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షస్తూ, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, భద్రత, రవాణా, వైద్య సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులు పకడ్బందీగా అమలవ్వేలా సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సుఖసౌకర్యాలతో జాతరలో పాల్గొనేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు సాగుతున్నాయి.పర్యాటక అభివృద్ధి దిశగా కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారించి, మేడారం పరిసరాలను సురక్షతమైన, సౌకర్యవంతమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, జనసంచార నిర్వహణ వంటి అంశాలను ఉన్నతాధికారులతో సమీక్షస్తూ ప్రతి చిన్న విషయాన్ని సైతం గమనిస్తున్నారు. మంత్రి సీతక్క చూపిస్తున్న నిబద్ధత, క్షేత్రస్థాయి పర్యటనలు, నిరంతర సమన్వయం అధికార యంత్రాంగానికి మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. ఆమె వర్క్ స్టైల్ ప్రభావంతో అధికారులు ఎలాంటి అలసట లేకుండా రెట్టించిన శక్తితో పని చేస్తున్నారు.మేడారం మహా జాతరను చరిత్రలో నిలిచే విధంగా, భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా నిర్వహించాలన్న లక్ష్యంతో మంత్రి సీతక్క అంకితభావంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల సేవే తన ధ్యేయమని ఆమె మరోసారి ఆచరణలో చూపిస్తున్నారు.

# ఐ-ప్యాక్‌పై ఈడీ దాడులు 'రాజకీయ గూఢచర్యం'

**కేంద్రంపై మహువా మోయిత్రా నిప్పులు**

**బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్షాలను భయపెట్టేందుకే సోదాలంటూ ధ్వజం**

**పార్టీ అంతర్గత సమాచారం దొంగిలించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ఆరోపణ**

**ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యను సమర్థించిన టీఎంసీ ఎంపీ**

(బెంగాల్ జై భీమ్ న్యూస్)

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐ-ప్యాక్, దాని చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ జరిపిన సోదాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మోయిత్రా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను 'ఆయుధాలు'గా వాడుకుంటోందని ఆమె ఆరోపించారు. బీజేపీ సాగిస్తున్న 'దోపిడీ, గూండాయిజం'ను ఎదుర్కొంటున్న ఏకైక నాయకురాలు మమతా బెనర్జీ మాత్రమేనని ఆమె కొనియాడారు. ఈడీ దాడులు జరుగుతున్న ప్రదేశానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా వెళ్లడాన్ని మహువా మోయిత్రా సమర్థించారు. "ముఖ్యమంత్రి మా పార్టీకి కూడా అధినేత. ఇంట్లో దొంగతనం జరుగుతున్నప్పుడు మన వస్తువులను కాపాడుకునే హక్కు మనకు ఉంటుంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సోదాలను 'రాజకీయ దొంగతనం, గూఢచర్యం'గా అభివర్ణించిన ఆమె, ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల జాబితా వంటి రహస్య డేటాను దొంగిలించేందుకే ఈడీని పంపారని దుయ్యబట్టారు. ఆరు, ఏడేళ్ల నాటి బొగ్గు కుంభకోణం కేసును ఇప్పుడు ఎన్నికల ముందు తెరపైకి తీసుకురావడంలో ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. బీజేపీలో చేరిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నేతల కేసులన్నీ ఏమయ్యాయని మహువా నిలదీశారు. అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, అజిత్ పవార్ వంటి నేతల పేర్లను ప్రస్తావిస్తూ.. కేవలం ప్రతిపక్ష నాయకులనే లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని భయపెట్టాలని చూస్తే బెంగాల్ పులి (మమతా బెనర్జీ) తగిన బుద్ధి చెబుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ దాడులకు నిరసనగా మమతా బెనర్జీ కోల్‌కతాలో భారీ పాదయాత్ర నిర్వహించగా, ఢిల్లీలో నిరసన చేపట్టిన టీఎంసీ ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, తమ దర్యాప్తును ముఖ్యమంత్రి అడ్డుకున్నారని ఈడీ, తమ పార్టీ సమాచారాన్ని అక్రమంగా సేకరించారని టీఎంసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించాయి. కోర్టులో గందరగోళ పరిస్థితుల కారణంగా ఈ కేసు విచారణను న్యాయస్థానం జనవరి 14కు వాయిదా వేసింది.

# “దళితుల ఆశల ప్రతీకగా డా. కవ్వంపల్లి కరీంనగర్‌లో అడుగడుగున నీరాజనాలు”





**కరీంనగర్ (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియామకమైన అనంతరం తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన డా. కవ్వంపల్లి సత్యనారాయణకు శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బెజ్జంకి క్రాస్ రోడ్ వద్ద జరిగిన కార్యక్రమంలో బాణసంచా కాల్చి, జేసీబీ సహాయంతో గజమాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఉద్ధరణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఇందిరాగాంధీ కాలం నుంచే ఎస్సీల సంక్షమానికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. దళితులు, పేదలకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌కే ఉందని పేర్కొంటూ, అదే విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బెజ్జంకి క్రాస్ రోడ్ నుంచి కరీంనగర్ అంబేద్కర్ చౌక్ వరకు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్, తిమ్మాపూర్ మండలం రేణిగుంట టోల్ ప్లాజా, ఎల్.ఎం.డి కాలనీ, అలుగునూరు చౌరస్తా వద్ద కూడా డా. కవ్వంపల్లికి ఘన స్వాగతం లభించింది. ఆయా చోట్ల జేసీబీ సాయంతో గజమాలలు వేసి, బాణసంచా కాల్చారు. అలుగునూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ‘కన్విక్షన్ల శాతాన్ని పెంచాలి’





**సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్**
**సీడీఓలు, సమన్స్/ వారంట్, కోర్ట్ లైజన్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం**

**సైబరాబాద్ జై భీమ్ న్యూస్:-**

సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని ఆడిటోరియమ్‌లో ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీంఎస్., జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీటఎస్, సైబరాబాద్ పరిధిలో పనిచేస్తున్న అన్ని పోలీస్ స్టేషన్లకు చెందిన సీడీఓలు, సమన్స్/ వారంట్, కోర్ట్ లైజన్ ఆఫీసర్లతో సిబ్బంది తో పోలీసు స్టేషన్, కోర్టు వారీగా మొదటి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సమన్లు, వారెంట్ల క్లియరెన్స్, కోర్టు కన్విక్షన్స్ ను పెంచడం వంటి విషయాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. సీడీఓలు, సమన్స్/ వారంట్, కోర్ట్ లైజన్ ఆఫీసర్లతో నిబద్ధతతో పనిచేసి గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పోక్సో, ఎన్డీపీఎస్, ఎస్సీ/ఎస్టీ కేసులలో కన్విక్షన్ల శాతాన్ని పెంచాలన్నారు. వారంట్ల ఎగ్జిక్యూషన్ బాగా చేయాలన్నారు. కన్విక్షన్ రేట్ ను పెంచడంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లది ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. సెన్సేషనల్ కేసులను గుర్తించి ట్రయల్ కండక్ట్ జరిగేలా చేసి సత్వరం పరిష్కరించేలా చూడాలన్నారు. అదేవిధంగా, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్ ) యాప్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓసీ ) అప్లికేషన్లను ప్రతిరోజూ ఖచ్చితంగా అప్‌డేట్ చేయాలని సీపీ అధికారులను ఆదేశించారు. తదుపరి విచారణ తేదీలు, సాక్షల విచారణ వివరాలు, వారెంట్ స్థితి, కోర్టు కేసుల ముగింపు సమాచారం తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ముఖ్యమైన ట్రయల్స్ గురించి ముందుగానే ఎస్‌హెచ్‌వోలకు సమాచారం ఇవ్వడం, విచారణకు ముందు సాక్షలకు సరైన బ్రీఫింగ్ ఇవ్వడం కూడా పునరుద్ఘాటించారు. పోలీస్ స్టేషన్లు,కోర్టుల మధ్య వారధిగా కోర్టు డ్యూటీ అధికారులు వ్యవహరిస్తారని, వారి సమర్థతే ట్రయల్స్ ఫలితాలను నిర్ణయిస్తుందని సీపీ గుర్తు చేశారు. సమావేశంలో జారీ చేసిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ, అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వహించాలని అన్ని సీడీఓలు / సమన్లు--వారెంట్లు కోర్టు లైజనింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే సీపీ సిబ్బందిని అడిగి వారి యోగక్షమాలను తెలుసుకున్నారు. నేరుగా వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ పనితీరు కనబర్చిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, ఏడీసీపీ క్రైమ్స్ రామ్ కుమార్, ఆర్‌బి ఇన్ స్పెక్టర్ క్రాంతి కుమార్, సీడీఓలు, సమన్స్/ వారంట్, కోర్ట్ లైజన్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కీలక నిర్ణయం

**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ**
**పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా పోటీ చేయాలని నిర్ణయం**
**నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని వెల్లడి**
**పార్టీని, పవన్ కల్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యమన్న జనసేన**

**అమరావతి, జై భీమ్ న్యూస్**

జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ జనసేన విభాగం నిర్ణయించింది. రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన నిర్ణయించింది. ఈ మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ పేరుతో ప్రకటన విడుదలైంది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనే లక్ష్యంతో పార్టీ ఇప్పటికే కార్యాచరణను ప్రారంభించిందని ఆ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, సాధ్యమైనన్ని స్థానాలలో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భావజాలాన్ని, ఆయన ఆశయాలను, తెలంగాణ ప్రాంతం పట్ల ఆయనకున్న అనుబంధాన్ని ప్రజలకు చేరవేయడం, తద్వారా తెలంగాణలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న జనసైనికులు, వీరమహిళలు చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



**ఉప్పల్, జనవరి 10 (జై భీమ్ న్యూస్):**

ఉప్పల్ నియోజకవర్గం ఓల్డ్ రామంతపూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ “మైనంపల్లి హనుమంతరావు గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షస్తున్నాం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సుర్వి మురళి గౌడ్, తవిడ బోయిన గిరిబాబు తదితరులు పాల్గొని మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సీబీఐ వలలో సీపీఆర్ఐ జాయింట్ డైరెక్టర్..

**రూ.9.5 లక్షల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్**

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

నిందితుడి నివాసంలో రూ. 3.59 కోట్ల నగదు, భారీగా విదేశీ కరెన్సీ.ప్రైవేటు కంపెనీ ఉత్పత్తులకు అనుకూల నివేదికల కోసం కుమ్మక్కు.జాయింట్ డైరెక్టర్‌తో పాటు ప్రైవేటు సంస్థ డైరెక్టర్ అతుల్ ఖన్నా అరెస్ట్. కేంద్ర విద్యుత్ పరిశోధనా సంస్థ (సీపీఆర్ఐ)లో భారీ అవినీతి తిమింగలం సీబీఐకి చిక్కింది. సీపీఆర్ఐ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న చెన్ను రాజారామ్ మోహన్‌రావు ఒక ప్రైవేటు సంస్థ నుంచి రూ. 9.50 లక్షలు లంచం తీసుకుంటుండగా అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న ‘సుధీర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‘ డైరెక్టర్ అతుల్ ఖన్నాను కూడా సీబీఐ అదుపులోకి తీసుకుంది. అరెస్ట్ అనంతరం రాజారామ్ నివాసంలో నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమ ఆస్తులు వెలుగు చూశాయి. ఆయన ఇంట్లో కట్టల కొద్దీ ఉన్న రూ. 3.59 కోట్ల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు అమెరికన్ డాలర్లు, యూరోలు, యూఏఈ దిర్హామ్‌లు సహా మొత్తం 9 దేశాలకు చెందిన సుమారు రూ. 4.05 లక్షల విలువైన విదేశీ కరెన్సీని గుర్తించారు. వీటితో పాటు విలువైన నగలు, కీలక పత్రాలను సీబీఐ స్వాధీనం చేసుకుంది. ఇప్పటివరకు జరిపిన తనిఖీల్లో మొత్తం రూ. 3.76 కోట్ల విలువైన నగదు, కరెన్సీ లభించినట్లు అధికారులు వెల్లడించారు. సుధీర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ తయారు చేసే విద్యుత్ పరికరాలకు అనుకూలంగా టెస్టింగ్ నివేదికలు ఇచ్చేందుకు రాజారామ్ లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐ గుర్తించింది. దీనిపై జనవరి 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అధికారులు, శుక్రవారం వ్యూహాత్మకంగా మాటు వేసి లంచం తీసుకుంటుండగా నిందితులను పట్టుకున్నారు. కేంద్ర విద్యుత్ శాఖ పరిధిలోని అత్యున్నత పరిశోధనా సంస్థలో ఇలాంటి అవినీతి జరగడం సంచలనంగా మారింది. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయని, మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని సీబీఐ అధికారులు తెలిపారు.

# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మీడియా కథనాలు

**తీవ్రంగా స్పందించిన జగ్గారెడ్డి**
**ఎదుటి వ్యక్తిపై బురదజల్లే సంప్రదాయం మంచిది కాదన్న జగ్గారెడ్డి**
**అలాంటి రాతలను ప్రోత్సహించిన వారిది, రాసిన వారిది..**
**ఇద్దరిదీ తప్పేనని వ్యాఖ్య**
**వెంకట్ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడన్న జగ్గారెడ్డి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై వచ్చిన నిరాధార కథనాలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎదుటి వ్యక్తిపై బురద జల్లే ఇలాంటి సంప్రదాయం ఏమాత్రం మంచిది కాదని ఆయన అన్నారు. ఎవరైనా దురుద్దేశపూర్వకంగా అలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా అది సరికాదని అన్నారు. మంత్రిపై అలాంటి రాతలకు ఎవరైనా ప్రోత్సహిస్తే అది చాలా పెద్ద తప్పు అవుతుందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా కథనం రాసిన వారితో పాటు ప్రేరేపించిన వారిది కూడా తప్పే అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంచలంచెలుగా ఎదిగిన నాయకుడని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఒక ఆడ, మగ మాట్లాడితే పెడార్థాలు తీస్తారా అంటూ ఆయన దుమ్మెత్తి పోశారు. పనిగట్టుకుని బురద జల్లడానికి ఇదేమైనా ప్రజా సమస్యనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు రాయడానికి బదులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను బయటకు తీసుకు రావాలని సూచించారు. చేతిలో కలం ఉందని ఇష్టారీతిన రాతలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అప్పులు చేసి ప్రజలకు సేవ చేసే మమ్మల్ని బద్నాం చేయాలని చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జగ్గారెడ్డి తీవ్ర పదజాలం ఉపయోగించారు.

# లాలగూడ తక్షశిలా పబ్లిక్ స్కూల్‌లో ఔరా తేజోత్సవం ఘనంగా నిర్వహణ




**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:**

లాలగూడలోని తక్షశిలా పబ్లిక్ స్కూల్‌లో ఔరా తేజోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమలోని దాగి ఉన్న ప్రతిభ, ఆలోచనాశక్తి, సృజనాత్మకతను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన ప్రదర్శనలు, ప్రాజెక్టులు, ప్రెజెంటేషన్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తను ప్రీత్, వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని కలలు, నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఈ తరహా వేదికలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా విద్యార్థిని సాన్వి గౌడ్ ప్రదర్శించిన మానవ ఆరోగ్యానికి సంబంధించిన కొలెస్ట్రాల్ నియంత్రణపై అవగాహన ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంట్లోనే చేయగల సులభమైన చిట్కాలతో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చని ఆమె వివరించడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఔరా తేజోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను గుర్తించే వేదికగా నిలిచిందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# అత్తాపూర్‌లో బైక్ స్టంట్స్ కలకలం

**రోడ్లపై ఆకతాయిల ఆగడాలు వాహనదారుల్లో భయాందోళన**





**హైద్రాబాద్, 10 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలోని అత్తాపూర్ ప్రాంతంలో కొందరు ఆకతాయిలు రోడ్లపై బైక్ స్టంట్స్ చేస్తూ హడావుడి సృష్టిస్తున్నారు. వేగంగా దూసుకెళ్లడం, ఒక్క చక్రంతో బైక్ నడపడం, హెల్మెట్ లేకుండా విన్యాసాలు చేయడం వంటి ప్రమాదకర చర్యలతో వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. ప్రత్యేకంగా పీక్ అవర్స్ సమయంలో ఈ స్టంట్స్ కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ద్విచక్ర వాహనదారులతో పాటు కార్లు, ఆటోలు, పాదచారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తక్షణమే స్పందించాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా స్టంట్స్ చేస్తున్న వారిని గుర్తించి కఠిన శిక్షలు విధించాలని కోరుతున్నారు. అలాగే రోడ్డు భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఇలాంటి అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నగరంలో శాంతి భద్రతలు, రోడ్డు భద్రత పరిరక్షణ కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# రైతులకు భారీ వరం రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. అందుకే వ్యవసాయ రంగానికి, రైతుల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు.

**రైతుభరోసాతో అన్నదాతలకు భరోసా..**

ఈ బడ్జెట్‌లో రైతులకు అత్యంత కీలకమైన రైతుభరోసా పథకానికి రూ.18 వేల కోట్లు కేటాయించారు. ప్రతి ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు ఆర్థిక సహాయం అందించనున్నారు. దీనితో సాగు ఖర్చుల భారం గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయ రంగానికి మొత్తం రూ.24,439 కోట్లు కేటాయించడం ద్వారా రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం స్పష్టమవుతోంది. రైతుకూలీల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ కొనసాగుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీలు కూడా ఈ బడ్జెట్‌లో చోటు దక్కించుకున్నాయి.

**రుణమాఫీతో రైతులకు ఊరట..**

రైతులపై ఉన్న అప్పుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేసినట్లు బడ్జెట్‌లో వెల్లడించింది. ఈ రుణమాఫీ ద్వారా 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల మేర ప్రయోజనం చేకూరినట్లు పేర్కొన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద రుణమాఫీ కార్యక్రమాల్లో ఒకటిగా ప్రభుత్వం పేర్కొంది.

**గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌కు భారీ నిధులు..**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.31,605 కోట్లు కేటాయించారు. రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టుల భర్తీ చేపట్టనున్నట్లు ప్రకటించారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు.

**ఇళ్ల నిర్మాణం, పేదల సంక్షేమం..**

పేదలకు సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి కనీసం 3,500 ఇళ్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ా== అనుకుని హైదరాబాద్ నాలుగు వైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ప్రతిపాదన కూడా బడ్జెట్‌లో చోటు దక్కింది.

**విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలపై దృష్టి..**

విద్యారంగానికి రూ.23,108 కోట్లు, వైద్యంఆరోగ్య రంగానికి రూ.12,393 కోట్లు కేటాయించారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. హాస్టళ్లలో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచారు. త్వరలో 14,236 అంగన్‌వాడీ పోస్టుల భర్తీ చేపట్టనున్నట్లు తెలిపారు.

**మౌలిక సదుపాయాలు, భద్రతకు ప్రాధాన్యం..**

నీటి పారుదల శాఖకు రూ.23,373 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,221 కోట్లు, హోంశాఖకు రూ.10,188 కోట్లు కేటాయించారు. మున్సిపల్‌పట్టణాభివృద్ధికి రూ.17,677 కోట్లు, రోడ్లుభవనాల శాఖకు రూ.5,907 కోట్లు కేటాయిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

**సామాజిక న్యాయానికి పెద్దపీట..**

ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.11,405 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,591 కోట్లు కేటాయించడం ద్వారా సామాజిక వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. 202526 తెలంగాణ బడ్జెట్ రైతులు, పేదలు, మహిళలు, యువత, గ్రామీణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రూపొందించబడింది. రైతుభరోసా, రుణమాఫీ, ఇళ్ల నిర్మాణం, విద్యఆరోగ్య రంగాలకు భారీ కేటాయింపులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ బడ్జెట్‌గా ఈ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రజల ముందుంచిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాస్యం వినయ్ భాస్కర్

**హన్మకొండ, 10 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం, బాలసముద్రంలో శనివారం కార్మిక హక్కుల సాధన కోసం నిర్వహించనున్న జిల్లా స్థాయి సదస్సుకు సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు నూతన కార్మిక కోడ్‌లను తీసుకువచ్చి కనీస హక్కులను కాలరాస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్మిక, ఉద్యోగ సంఘాలు విస్తృతంగా వ్యతిరేకించినప్పటికీ 44 కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దు చేయడం కార్మిక సంక్షేమానికి విరుద్ధమని అన్నారు. పెట్టుబడిదారులు, సంపన్నుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొడుతున్నారని, రైతులుకార్మికులను నూతన చట్టాల పేరుతో మోసం చేయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. నాలుగు కార్మిక కోడ్‌ల వల్ల కనీస వేతనం, సెలవులు, నిరసన చేసే హక్కులు సైతం కోల్పోయే ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు రైతుల పోరాటానికి తలవంచి వాటిని వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్రంపై పోరాడాలని పిలుపునిచ్చారు. నాలుగు కార్మిక కోడ్‌ల రద్దు కోసం ఇప్పటికే కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్ర స్థాయి కార్మిక సదస్సులు నిర్వహించామని తెలిపారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగులు, కార్మికుల పట్ల వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి నెలకొందని, ప్రభుత్వ విధానాల కారణంగా ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించనున్న జిల్లా స్థాయి సదస్సు ఈ నెల 11వ తేదీ ఆదివారం రోజున హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సుకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు హాజరుకానున్నారని వెల్లడించారు. నగరంలోని అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు నాయిని రవి, ఎంజాల మల్లేశం, కార్మిక సంఘాల ప్రతినిధులు బొట్ల భిక్షపతి, నారాయణ గిరి, పాలడుగుల శివకుమార్, తేలు సారంగపాణి, తాళ్ల చేరాలు, సదానందం, రఘుపతి రెడ్డి, సాయి, వెంకటేశ్వర్లు, విజయ్, సిద్ధిఖ్, రాజు, ఇసంపెల్లి సంజీవ్, రవీందర్ రెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరికెళ్తున్నారా.. జర ఇల్లు భద్రం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, 10 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు, అలాగే మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు తరలివెళ్లే భక్తుల ఇళ్లలో చోరీలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు చోరీల నివారణపై సీసీఎస్ పోలీసులు రూపొందించిన అవగాహన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సెలవుల సమయంలో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రజలు తప్పనిసరిగా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెలవులకు వెళ్లే సమయంలో సెక్యూరిటీ అలారాలు, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. అలాగే ఇళ్లకు సెంట్రల్ లాక్ లేదా డిజిటల్ లాకింగ్ సిస్టమ్ అమర్చుకోవాలని సూచించారు. బీరువా తాళాలను ఇంట్లోనే బెడ్ కింద లేదా బట్టల కింద పెట్టకుండా వెంట తీసుకెళ్లాలని, తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా గ్రామ పోలీస్ అధికారికి ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి లేదా వెంట తీసుకెళ్లాలి తప్ప పక్కింటి వారికి, పరిచయస్తులకు ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్ లాక్ వేయాలని తెలిపారు. ఇంటి ముందు గేటుకు తాళం వేయకుండా ఉండాలని, గేటుకు తాళం ఉంటే ఇంట్లో ఎవ్వరూ లేరని దొంగలు గుర్తించే అవకాశముంటుందని చెప్పారు. వాచ్‌మన్, సెక్యూరిటీ గార్డ్ లేదా పనిమనుషులను నియమించుకునేటప్పుడు నమ్మకమైన వారినే ఎంపిక చేయాలని సూచించారు. ఇంటి భద్రత కోసం కనీసం 15 రోజుల స్టోరేజ్ కలిగిన సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, వాటి ద్వారా మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలను ప్రత్యక్షంగా వీక్షించవచ్చని తెలిపారు. ఊరికి వెళ్లే సమయంలో పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని, తాళం వేసిన తర్వాత తాళం కనిపించకుండా డోర్ కర్టెన్ వేసి, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ ఆన్ చేసి ఉంచాలని సూచించారు. సోషల్ మీడియాలో తమ లొకేషన్, ప్రయాణ ప్రణాళికలు, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నామనే వివరాలను పోస్ట్ చేయవద్దని హెచ్చరించారు. ఇంట్లో లేనప్పుడు పనిమనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చేలా చూడాలని, ఇంటి ముందు చెత్త, న్యూస్ పేపర్లు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఇవన్నీ గమనించి నేరస్థులు చోరీలకు పాల్పడే అవకాశముంటుందని అన్నారు. గ్రామం, పట్టణం లేదా కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఇంటి తాళాలను తలుపుల దగ్గర, పూలకుండీలలో లేదా మ్యాట్స్ కింద దాచిపెట్టకూడదని, ఇంట్లో పనిచేసే వారి వివరాలను తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవాలని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీలు సదయ్య, మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల కిడ్నాప్ ముఠా గుట్టు రట్టు






**కాజీపేటటాస్క్ ఫోర్స్ సంయుక్త ఆపరేషన్‌లో 5 మంది పిల్లల రక్షణ, ఇద్దరు నిందితుల అరెస్ట్**

**వరంగల్, 10 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్):**

వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్‌లకు పాల్పడుతున్న ముఠాను కాజీపేట పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేసి కీలక విజయం సాధించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గత డిసెంబర్ 28, 2025 తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన ఐదు నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన ఘటనపై, బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా కాజీపేట మరియు టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు సంయుక్తంగా విచారణ చేపట్టి, నేరస్థలంలో లభించిన ఆధారాలను సేకరించాయి. ఈ క్రమంలో నిందితులు మళ్లీ చిన్నపిల్లల కిడ్నాప్‌కు ప్రయత్నిస్తున్న సమయంలో, ఈ రోజు ఉదయం అద్దెకు తీసుకున్న కారులో కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్‌పాత్ వద్ద రెక్కీ నిర్వహిస్తున్న ఇద్దరిని అనుమానాస్పదంగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు డిసెంబర్ 28, 2025న ఐదు నెలల బాలుడు మల్లన్నను కిడ్నాప్ చేసినట్లు మాత్రమే కాకుండా, గతంలో మరో నలుగురు చిన్నపిల్లలను కూడా కిడ్నాప్ చేసినట్లు ఒప్పుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులు: కొడుపాక నరేష్ (42) ఘవాపూర్ గ్రామం, పెద్దపల్లి జిల్లా; వెల్పుల యాదగిరి (32) శాంతినగర్, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లా. వీరు పిల్లలు కలగలేని దంపతులకు అనాథాశ్రమాల నుంచి తీసుకొచ్చిన పిల్లలమని నమ్మబలికి డబ్బులకు అమ్మినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుల నేర ఒప్పుకోలు ఆధారంగా కాజీపేటలో కిడ్నాప్‌కు గురైన ఐదు నెలల బాలుడు మల్లన్నతో పాటు, గతంలో కిడ్నాప్ చేసిన మరో నలుగురు పిల్లలను కూడా పోలీసులు సురక్షితంగా రిస్క్యూ చేశారు. రికవరీ చేసిన పిల్లల వివరాలు ఇలా ఉన్నాయి: 2025 ఆగస్టులో వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను మంచిర్యాల జిల్లా నస్పూర్లో, 2023 అక్టోబర్‌లో కాజీపేట రైల్వే స్టేషన్‌లో 3 సంవత్సరాల బాలుడిని జన్నారం మండలంలో, 2025 అక్టోబర్‌లో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు 5 నెలల పాపను మంచిర్యాలలో, అలాగే 2025 జూన్‌లో రామగుండం రైల్వే స్టేషన్ ముందు 10 నెలల పాపను జగిత్యాల జిల్లాలో అమ్మినట్లు పోలీసులు నిర్ధారించారు. చట్టబద్ధ ఆధారాలు లేకుండా పిల్లలను కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కీలక కేసును ఛేదించి చిన్నపిల్లలను రక్షించడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ మీడియా సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్ అధికారులు, కాజీపేట ఏసీపీలు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల్లోనే తండ్రికొడుకుల నిశ్శబ్ద ప్రయాణం

**హన్మకొండను కుదిపేసిన హృదయవేదన**

**హన్మకొండ, 10 జనవరి 2026 (జై భీమ్ న్యూస్):**

భీమారం సాయి కాలనీలోని ఆ ఇంట్లో ఇప్పుడు సమయం కూడా నెమ్మదిగా నడుస్తోంది. గోడలపై వేలాడుతున్న ఫోటోలు మాటాడుతున్నట్లున్నాయి. ఐదు రోజుల వ్యవధిలోనే తండ్రి, కొడుకు ఇద్దరూ ఈ లోకాన్ని విడిచిపోవడంతో ఆ కుటుంబంలో మాటలకన్నా కన్నీళ్లే ఎక్కువయ్యాయి. కొద్ది రోజుల క్రితం విజయవాడ ప్రధాన రహదారిపై జరిగిన కారు ప్రమాదం ఆ ఇంటి జీవన ధారనే మలిచేసింది. తీవ్రంగా గాయపడిన అనిల్ కుమార్‌ను ఆసుపత్రికి చేర్చిన నాటి నుంచి తండ్రి జ్ఞానేశ్వర్ ఒక్క క్షణం కూడా కుమారుడి నుంచి దూరం కాలేదు. మంచం పక్కన కూర్చుని, నిద్రలేని కళ్లతో, "నా బిడ్డ బతికితే చాలు" అని ప్రతి క్షణం దేవుణ్ణి ప్రార్థించారు. కుమారుడి బాధను తన గుండెల్లోనే మోస్తూ, అతనికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఆ తండ్రి గుండె ఆ వేదనను భరించలేకపోయింది. కుమారుడి పరిస్థితిని చూస్తూ ఒక్కసారిగా కుప్పకూలిన జ్ఞానేశ్వర్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. తండ్రి మరణ వార్త కుటుంబాన్ని ఇంకా కోలుకోని స్థితిలో ఉంచిన వేళ, ఐదో రోజున అనిల్ కుమార్ కూడా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తండ్రిని కోల్పోయిన బాధ, శరీరాన్ని పట్టిపీడించిన నొప్పిఈ రెండింటి మధ్య అతని శ్వాస నెమ్మదిగా ఆగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పుడు ఆ ఇంట్లో ఉదయం వెలుగూ బాధనే గుర్తు చేస్తోంది. తల్లి నిశ్శబ్దంగా కుమారుడి గది తలుపు దగ్గర నిలబడి, లోపలికి వెళ్లాలా వద్దా అని తడబడుతోంది. తండ్రి కూర్చునే కుర్చీ, కుమారుడి చెప్పులుఅన్నీ అక్కడే ఉన్నాయి. కానీ వాళ్లు లేరు. ఓదార్చేందుకు వచ్చిన మాటలు కూడా కొన్నిసార్లు మౌనంగానే మిగిలిపోతున్నాయి. ఈ వార్త తెలిసిన వెంటనే కాలనీ మొత్తం ఒక్కటైంది. పొరుగువారు, బంధువులు, స్నేహితులు చేరి కుటుంబాన్ని చుట్టుముట్టారు. "ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద దుఃఖం ఎవరికీ రాకూడదు" అంటూ చాలామంది కంటతడి పెట్టారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని పలువురు భరోసా ఇచ్చారు. తండ్రికొడుకుల మధ్య ఉన్న బంధం, చివరి వరకూ విడిపోని ప్రేమగా మారి, హన్మకొండలో ఒక మౌన విషాదంగా నిలిచిపోయింది.




# తండ్రికొడుకుల వరుస మృతి తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

**భౌతికదేహానికి పూలమాలవేసి నివాళులు**

**హన్మకొండ, 10 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

తండ్రి, కొడుకులు వరుసగా మృతి చెందిన విషాద ఘటన హన్మకొండ జిల్లాను తీవ్రంగా కలచివేసింది. ఈ హృదయ విదారక సంఘటన విషయం తెలుసుకున్న నాగరాజు మృతుల కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గత నెలలో విజయవాడఖమ్మం ప్రధాన రహదారిలో బందెల అనిల్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డుపై ఉన్న డివైడర్ నుంచి ప్రమాదవశాత్తు ఎగిరి వచ్చిన మరో కారు అనిల్ ప్రయాణిస్తున్న కారుపై పడింది. ఈ ప్రమాదంలో అనిల్ కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జీవన మరణాల మధ్య పోరాడారు. ఈ క్రమంలో అనిల్ కుమార్‌కు అండగా ఆసుపత్రిలోనే ఉన్న అతని తండ్రి బందెల జ్ఞానేశ్వర్కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి మృతితో తేరుకోకముందే, కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే చికిత్స పొందుతున్న అనిల్ కుమార్ కూడా కన్నుమూయడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. ఈ విషాదాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు మృతుల నివాసానికి చేరుకుని, బందెల అనిల్ కుమార్ భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ "ఒక్క కుటుంబంలో తండ్రి, కొడుకు ఇలా వరుసగా మృతి చెందడం అత్యంత బాధాకరం. ఈ ఘటన మనందరినీ కలచివేసింది. బాధిత కుటుంబం ఈ దుఃఖాన్ని తట్టుకునేలా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులుగా మేమంతా అండగా ఉంటాం. అవసరమైన అన్ని విధాల సహాయం అందేలా నా వంతు కృషి చేస్తాను. ఈ కఠిన సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి," అని అన్నారు. ఒక్క కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న ఈ దుర్ఘటనతో కాలనీ మొత్తం విషాద వాతావరణం నెలకొంది. పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు మృతుల కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ పరామర్శించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యేతో పాటు పదవీ విరమణ పొందిన డీఎస్పీ దామెర నర్సయ్య, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరపు రామ్ చందర్ రావు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ కాందారి, ప్రముఖ ఆర్టిస్ట్ నాగరాజు (హుజురాబాద్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు బందెలు రాజేశ్వర్ రావుతో పాటు ఇతర కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.




# మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకం మానాలి

**పర్యావరణాన్ని రక్షించాలి**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





**మేడారం, 10 జనవరి 2026 (జై భీమ్ న్యూస్):**

ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం జాతర అటవీ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్‌ను వాడకండి పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలు, "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకండి" అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారం జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంత స్వచ్ఛతను కాపాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్లు వినియోగించకూడదని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌లో వేడి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణకోశ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో ప్రతి భక్తుడు ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకుని గాలి, భూమి, నీరును రక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్, రవికాంత్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న జాతరకు రండి

**కేటీఆర్‌ను ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి,సర్పంచ్ రఘువంశీ**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఐనవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ ఆహ్వానించారు.ఈ నేపథ్యంలో ఐనవోలు మల్లికార్జున స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలతో పాటు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్,గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి కాటబోయిన అశోక్,మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్,వార్డ్ మెంబర్స్ దుపెల్లి రాజు,కొత్తూరు సరిత జాన్సన్ ,బత్తుల ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ అడ్డగూడి సతీష్,మండల నాయకులు తండ వెంకన్న,చింత అశోక్, పుల్యాల రాజిరెడ్డి, కొత్తూరు రాజు, పురుషోత్తం, కాటబోయిన చందు,తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి సినిమా టిక్కెట్ ధరల పెంపు...

**హైకోర్టులో పిటిషన్ దాఖలు**

**తెలంగాణలో టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి**

**టిక్కెట్ ధరల పెంపుపై హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్**

**కోర్టు పని దినాల్లో మాత్రమే పిటిషన్ దాఖలు చేయాలని పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో టిక్కెట్ ధరలను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి లభించింది. అయితే, ఈ సినిమా టిక్కెట్ ధరలను పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతివ్వడంపై హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. న్యాయవాది విజయ్ గోపాల్ టిక్కెట్ ధరల పెంపును హైకోర్టులో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ధరలను పెంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే హౌస్ మోషన్ విచారణను హైకోర్టు నిరాకరించింది. కోర్టు పని దినాలలో మాత్రమే పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీంతో ఈ నెల 19న న్యాయవాది విజయ్ గోపాల్ మరోసారి పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇదిలా ఉండగా, జనవరి 11న 'మన శంకర వరప్రసాద్ గారు' స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ షో టిక్కెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌లలో రూ.100 టిక్కెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది.

# పాఠశాల విద్యార్థులకు వైద్యులు సీపీఆర్ నేర్పిస్తే, వారు ఎన్నో ప్రాణాలు కాపాడుతారు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు
తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే సోషల్ డాక్టర్‌ని అన్న సీఎం
ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలామంది ప్రాణాలు కాపాడవచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే సోషల్ డాక్టర్‌నని అన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలసీలను మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని ప్రకటించారు. ఇందుకోసం వైద్యులు సూచనలు ఇవ్వాలని కోరారు. వైద్యులు ప్రజలు, సమాజంపై తమ బాధ్యతను ఎప్పుడూ మరిచిపోకూడదని అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అదే సమయంలో ప్రజల నాడిని పట్టుకోవడం మరిచిపోవద్దని సూచించారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఆరోగ్య రంగంలో ఆవిష్కరణల్లో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

## వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు: మహేశ్ గౌడ్

మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో కథనం
వాస్తవాలకు దూరంగా వార్తలు వస్తున్నాయన్న మహేశ్ గౌడ్
నిరాధార వార్తలు ప్రచురించడం మానేయాలని హితవు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణకు చెందిన ఓ మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో ప్రసారమైన కథనం సంచలనం రేకెత్తించింది. ఈ కథనంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని, వాస్తవాలకు దూరంగా ఇలాంటి వార్తలు వస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి మంత్రులు, అధికారులు ఈ స్థాయికి చేరుకుంటారని, అలాంటి వారిపై నిరాధారమైన వార్తలు ప్రచురించడం మానేయాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మహేశ్ కుమార్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా, శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నిస్తూ, రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిది? అని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని, ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని హితవు పలికారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మేము రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమయ్యారని, కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్ రావు బాధపడుతున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు సాధించామని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించామని... మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందని అన్నారు.

## ట్రేడింగ్ చిట్కాలు అంటూ మాజీ ఐపీఎస్ భార్యకు రూ.2.58 కోట్లు టోకరా

ట్రేడింగ్ చిట్కాల పేరుతో వాట్సాప్ సందేశం పంపిన సైబర్ నేరగాళ్లు
అవగాహన లేకపోవడంతో భర్త నెంబర్ వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేయించిన భార్య
పెట్టుబడులు పెడితే 500 శాతం లాభాలు వస్తాయని నమ్మించిన సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో ఓ మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు రూ. 2.58 కోట్ల మేర టోకరా వేశారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వర్తించినట్లు సమాచారం. ట్రేడింగ్ చిట్కాలు చెబుతామంటూ సైబర్ నేరగాళ్లు తొలుత ఆమెకు వాట్సాప్ సందేశం పంపించారు. ఆమెకు స్టాక్ మార్కెట్‌పై అవగాహన లేకపోవడంతో తన భర్త నెంబరును ఆ వాట్సాప్ గ్రూప్‌లో చేర్పించారు. తాము సూచించిన స్టాక్స్‌లో పెట్టుబడులు పెడితే 500 శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని చెప్పడంతో పాటు ఆమెను నమ్మించడానికి నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు డిసెంబర్ 24వ తేదీ నుంచి ఈ నెల 5 వరకు 19 లావాదేవీల్లో రూ. 2.58 కోట్లు పెట్టుబడులు పెట్టారు. పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన బాధితురాలు, మరింత డబ్బు పెట్టేందుకు ఆసక్తి కనబరచలేదు. దీంతో మరిన్ని పెట్టుబడులు పెట్టాలంటూ ఆమెపై ఒత్తిడి చేశారు. అదనంగా పెట్టుబడులు పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు అంతా పోతుందని బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఒడిశాలో కూలిపోయిన చార్టర్డ్ విమానం

రూర్కేలా నుండి భువనేశ్వర్‌కు వెళుతున్న చార్టర్డ్ విమానం
పైలట్ సహా ఏడుగురు ప్రయాణికులు ఉండగా కూలిన చార్టర్డ్
క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

ఒడిశా, జై భీమ్ న్యూస్



ఒడిశాలో చార్టర్డ్ విమానం కూలిపోయింది. రూర్కేలా నుంచి భువనేశ్వర్‌కు ప్రయాణిస్తున్న తొమ్మిది సీట్ల విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికి ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటన జరిగిన సమయంలో విమానంలో పైలట్‌తో సహా మొత్తం ఏడుగురు వ్యక్తులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులకూ గాయాలు కాగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సుందర్‌గఢ్ జిల్లాలోని కన్సార్ ప్రాంతంలో ఈ చార్టర్డ్ విమానం కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## మియాపూర్ లో రూ.3 వేల కోట్లకు పైగా విలువైన భూమికి హైడ్రా రక్షణ

మియాపూర్‌లో రూ. 3 వేల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం
సర్వే నంబర్ 44లో 15 ఎకరాలకు పైగా భూమిని కాపాడిన హైడ్రా
తప్పుడు పత్రాలతో కబ్జాకు యత్నించినట్లు అధికారుల నిర్ధారణ
ఆక్రమణల తొలగింపు.. భూమి చుట్టూ ఫెన్సింగ్, బోర్డుల ఏర్పాటు
కబ్జాకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు కాపాడారు. శేరిలింగంపల్లి మండలం, మక్తా మహబూబ్‌పేటలోని సర్వే నంబర్ 44లో ఉన్న సుమారు రూ. 3 వేల కోట్లకు పైగా విలువైన 15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమి కబ్జాకు గురవుతోందని గతంలోనే హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు గతంలోనే ఐదు ఎకరాలను స్వాధీనం చేసుకుని, చెరువు కట్టపై నిర్మించిన 18 అక్రమ షెట్టర్లను తొలగించారు. అయితే, ఇదే భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని, సంబంధిత సబ్-రిజిస్ట్రార్ సస్పెన్షన్‌కు గురయ్యారనే వార్తల నేపథ్యంలో హైడ్రా అధికారులు మరోసారి విచారణ చేపట్టారు. ఈ విచారణలో, సర్వే నంబర్ 159కి చెందిన పత్రాలను ఉపయోగించి సర్వే నంబర్ 44లోని మొత్తం 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు నిర్ధారించారు. ఈ క్రమంలో ఎకరంన్నర భూమిని కబ్జా చేసిన ఇమ్రాన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. తాజాగా పూర్తిస్థాయిలో రంగంలోకి దిగిన హైడ్రా, ఆక్రమణలను తొలగించి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేసింది.

## 'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపు జీవో.. మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

టిక్కెట్ ధరల పెంపునకు తాను అనుమతి ఇవ్వలేదన్న మంత్రి
పుష్ప-2 తర్వాత ఎప్పుడూ ధరల పెంపునకు అనుమతివ్వలేదని వెల్లడి
సినిమా పరిశ్రమను పట్టించుకోవడం మానివేశానన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
తెలంగాణ రాష్ట్రంలో సినిమా టిక్కెట్ ధరల పెంపునకు తాను ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని రాష్ట్ర

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. పుష్ప-2 తర్వాత ఎప్పుడూ ధరల పెంపునకు అనుమతి ఇవ్వలేదని ఆయన తేల్చి చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సినిమా టిక్కెట్ ధరల పెంపు అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను సినిమా పరిశ్రమ వ్యవహారాలను పట్టించుకోవడం మానివేశానని ఆయన అన్నారు. టిక్కెట్ ధరల పెంపు గురించి వస్తున్న జీవోలకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కాగా, ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్' చిత్రానికి సంబంధించి టిక్కెట్ ధరలు పెంచుకోవడానికి అర్ధరాత్రి సమయంలో జీవో వచ్చినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై విధంగా స్పందించారు.

## అమెరికా నుంచి స్వస్థలానికి చేరుకున్న స్నేహితురాళ్ల మృతదేహాలు

ఇద్దరి అంత్యక్రియలు ఒకేచోట!
డిసెంబర్ 29న కాలిఫోర్నియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మేఘన, భావన మృతి
14 రోజుల నిరీక్షణ తర్వాత ఇళ్లకు చేరుకున్న పార్థివదేహాలు
చిన్ననాటి స్నేహితులైన ఇద్దరి అంత్యక్రియలు ఒకేచోట నిర్వహించాలని నిర్ణయం
శోకసంద్రంలో మునిగిన గార్ల మండలంలోని రెండు గ్రామాలు



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు మహబూబాబాద్ యువతుల మృతదేహాలు ఎట్టకేలకు స్వగ్రామాలకు చేరుకున్నాయి. 14 రోజుల నిరీక్షణ తర్వాత వారి పార్థివదేహాలు ఇళ్లకు చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ విషాదంతో గార్ల మండలంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన పుల్ల ఖండం గ్రామవాసి మేఘన (25), ముల్కనూరు గ్రామవాసి కడియాల భావన (25) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. ఉన్నత చదువుల కోసం ఇద్దరూ కలిసి అమెరికా వెళ్లారు. అయితే, డిసెంబర్ 29న కాలిఫోర్నియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. మేఘన తండ్రి నాగేశ్వరరావు గార్లలో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తుండగా, భావన తండ్రి కోటేశ్వరరావు ముల్కనూరు గ్రామ ఉప సర్పంచ్‌గా ఉన్నారు. ఉన్నత భవిష్యత్తుతో తిరిగి వస్తారనుకున్న తమ కుమార్తెలు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. స్నేహానికి ప్రతీకగా నిలిచిన ఆ ఇద్దరి అంత్యక్రియలను ముల్కనూరు గ్రామంలోనే కలిపి నిర్వహించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఈ హృదయ విదారక ఘటనతో ఇరు గ్రామాల్లో విషాదం నెలకొంది.

## సంక్రాంతి రష్... హైదరాబాద్-విజయవాడ మధ్య 10 స్పెషల్ రైళ్లు

సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా 10 ప్రత్యేక రైళ్లు
హైదరాబాద్, విజయవాడ మధ్య నడవనున్న సర్వీసులు
జనవరి 11 నుంచి 19 వరకు పలు తేదీల్లో రాకపోకలు
రిజర్వేషన్ లేని వారి కోసం అధికంగా జనరల్ బోగీలు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పండగ కోసం సొంత ఊళ్లకు వెళ్లేవారి సౌకర్యార్థం హైదరాబాద్ - విజయవాడ మధ్య మొత్తం 10 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైళ్లు పండగకు ముందు, తర్వాత రోజుల్లో రాకపోకలు సాగించనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో చైర్ కార్ బోగీలతో పాటు జనరల్ బోగీలు కూడా ఉంటాయి. ముఖ్యంగా, రిజర్వేషన్ లేకుండా ప్రయాణించే వారిని దృష్టిలో ఉంచుకుని సగానికి పైగా జనరల్ బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. చైర్ కార్ బోగీలలో ప్రయాణించాలనుకునే వారు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా ముందస్తుగా టికెట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చు. హైదరాబాద్ నుంచి విజయవాడకు జనవరి 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6:10 గంటలకు రైలు బయలుదేరుతుంది. అదేవిధంగా, విజయవాడ నుంచి హైదరాబాద్‌కు జనవరి 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2:40 గంటలకు రైలు అందుబాటులో ఉంటుంది. సంక్రాంతి సమయంలో సాధారణ రైళ్లపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ అదనపు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై పండుగ రద్దీ

**ఈ రూట్లలో వెళ్తే బెటర్ అంటున్న పోలీసులు**
**సంక్రాంతి పండుగ వేళ విజయవాడ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్**
**పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు**
**గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారికి నాగార్జునసాగర్ హైవే మార్గం సూచన**
**విజయవాడ, ఖమ్మం వెళ్లేవారు భువనగిరి మీదుగా వెళ్లాలని తెలిపిన పోలీసులు**
**ఆదివారం చౌటుప్పల్ సంతతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిక**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సంక్రాంతి పండుగ కోసం సొంతూళ్లకు వెళుతున్న ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) కిక్కిరిసిపోయింది. శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణం, పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పండుగ సెలవులు మొదలవడంతో వేలాది మంది ఒకేసారి బయలుదేరడం, దీనికితోడు హైవేపై జరుగుతున్న నిర్మాణ పనులు కూడా తోడవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే వాహనదారులు విజయవాడ హైవేకు బదులుగా నాగార్జునసాగర్ హైవే మీదుగా ప్రయాణించడం మేలని పోలీసులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్‌ఆర్) నుంచి బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకుని సాగర్ హైవేలోకి ప్రవేశించవచ్చు. ఈ మార్గం కాస్త దూరం ఎక్కువైనా, ట్రాఫిక్ లేకుండా సాఫీగా ప్రయాణం సాగించవచ్చని చెబుతున్నారు. సాధారణ మార్గంలో పంతంగి టోల్‌ప్లాజా వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అలాగే ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. ఓఆర్‌ఆర్ మీదుగా ఘట్‌కేసర్ వద్ద ఎగ్జిట్ తీసుకుని వరంగల్ హైవేపైకి చేరుకుని, అక్కడి నుంచి భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. చిట్యాల నుంచి నార్కట్‌పల్లిని దాటితే ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తగ్గుతాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఆదివారం చౌటుప్పల్‌లో జరిగే వారంతపు సంతతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండుగ రద్దీకి సంత కూడా తోడైతే పరిస్థితి తీవ్రంగా మారుతుందని, కాబట్టి ఆదివారం ప్రయాణించే వారు కచ్చితంగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. వాహనదారులు ఓపికతో వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

# మహిళా ఐఏఎస్‌లపై దుష్ప్రచారం..

**కొన్ని మీడియా సంస్థల చర్యలను ఖండించిన ఐపీఎస్ అసోసియేషన్**
**మహిళా ఐఏఎస్ అధికారులపై కథనాలపై ఐపీఎస్ అధికారుల సంఘం ఆగ్రహం**
**ఇవి పరువు నష్టం కలిగించే దురుద్దేశపూరిత కథనాలని ఖండన**
**ఐఏఎస్ అధికారుల సంఘానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటన**
**సంబంధిత మీడియా సంస్థలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**
**చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మహిళా ఐఏఎస్ అధికారుల ప్రతిష్టకు భంగం కలిగించేలా కొన్ని మీడియా సంస్థలు బాధ్యతారహితమైన, దురుద్దేశపూరిత కథనాలను ప్రసారం చేయడాన్ని తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ఆరోపణలను ఖండిస్తూ, ఐఏఎస్ అధికారుల సంఘానికి తమ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంచలనం సృష్టించడం, పరువు తీయడం అనే ఏకైక లక్ష్యంతో జర్నలిజం ముసుగులో కొందరు మహిళా అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఐపీఎస్ సంఘం ఆరోపించింది. ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు, కల్పిత కథనాలతో మహిళా అధికారులను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత హేయమని, ఇది తిరోగమన, స్త్రీద్వేషపూరిత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఇలాంటి చర్యలు రాజ్యాంగబద్ధ పాలన, చట్టబద్ధత, ప్రజాసేవ గౌరవానికి తీవ్ర విఘాతం కలిగిస్తాయని అభిప్రాయపడింది. మహిళా అధికారులు ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో కూడా నిజాయితీ, ధైర్యంతో తమ విధులను నిర్వర్తిస్తున్నారని సంఘం గుర్తుచేసింది. కేవలం ఊహాగానాలు, లీకైన లేదా కల్పిత సమాచారంతో వారి ప్రతిష్టను దెబ్బతీయాలని చూడటం నైతికంగా, చట్టపరంగా ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. ఇలాంటి చర్యల వల్ల వ్యవస్థల మనోస్థైర్యం దెబ్బతినడమే కాకుండా, పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రసారమైన ఆరోపణలన్నీ అవాస్తవమని, దురుద్దేశపూరితమైనవని ఐపీఎస్ సంఘం తేల్చి చెప్పింది. ఇది అధికారుల వ్యక్తిగత గోప్యత, వృత్తిపరమైన గౌరవానికి తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, "మీడియా ట్రయలు కిందకు వస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలిపింది. ఐఏఎస్ అధికారుల సంఘంతో కలిసి తాము ఈ అంశంపై పోరాడతామని పేర్కొంటూ, సంబంధిత మీడియా సంస్థలు తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఐపీఎస్ సంఘం డిమాండ్ చేసింది. వివాదాస్పద కథనాలను అన్ని డిజిటల్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని కోరింది. భవిష్యత్తులో ఇలాంటి నిరాధార, కల్పిత కథనాలను ప్రసారం చేసే మీడియా సంస్థలు లేదా వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించింది. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారి గౌరవం, ముఖ్యంగా మహిళా అధికారుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఐపీఎస్ సంఘం స్పష్టం చేసింది.




# అంబర్‌పేట్ ఎస్ఐ భానుప్రకాశ్‌రెడ్డి అరెస్ట్

**బెట్టింగ్ వ్యసనంతో అప్పులపాలైన అంబర్‌పేట్ ఎస్ఐ**
**కేసుల్లో రికవరీ చేసిన సొత్తును దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు**
**బాధ్యతారహితంగా సర్వీస్ రివాల్వర్‌ను పోగొట్టుకున్న వైనం**
**ఏపీ గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికైన తరుణంలో వెలుగులోకి అక్రమాలు**
**నిందితుడిని రిమాండ్ నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు**

**అంబర్‌పేట్, జై భీమ్ న్యూస్**

అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) భానుప్రకాశ్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెట్టింగ్ వ్యసనానికి బానిసై, అప్పులు తీర్చేందుకు కేసుల్లో రికవరీ చేసిన సొత్తును దుర్వినియోగం చేయడంతో పాటు తన సర్వీస్ రివాల్వర్‌ను పోగొట్టుకున్నారన్న తీవ్ర ఆరోపణలపై ఆయనపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఐ భానుప్రకాశ్‌రెడ్డి కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసై భారీగా అప్పులు చేశారు. వాటిని తీర్చే మార్గంలేక, తాను విచారిస్తున్న కేసుల్లో భాగంగా రికవరీ చేసిన సొత్తును తాకట్టు పెట్టి, దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. ఈ విషయంపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఇదే క్రమంలో అత్యంత బాధ్యతాయుతంగా కాపాడుకోవాల్సిన తన సర్వీస్ రివాల్వర్‌ను కూడా భానుప్రకాశ్‌రెడ్డి పోగొట్టుకున్నారు. దీనిపై అధికారులు ప్రశ్నించగా, తొలుత రైలులో పోయిందంటూ పొంతనలేని సమాధానాలు చెప్పారు. అయితే, విచారణలో ఒత్తిడి పెరగడంతో చివరకు రివాల్వర్ పోగొట్టుకున్నట్లు అంగీకరించారు. ఆరోపణలు ప్రాథమికంగా రుజువు కావడంతో పోలీసులు భానుప్రకాశ్‌రెడ్డిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్ నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, భానుప్రకాశ్‌రెడ్డి ఇటీవల ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యారు. తెలంగాణలో ఎస్ఐ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఏపీలో కొత్త కొలువులో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రక్రియ జరుగుతుండగానే ఆయన చేసిన అక్రమాలు బయటపడటం గమనార్హం. రక్షకభటుడే భక్షకుడిగా మారిన ఈ ఉదంతం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది.



# మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం..

**స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**ఓ మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం దురదృష్టకరమన్న మంత్రి**
**కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా మీడియా కథనాలు సరికాదని వ్యాఖ్య**
**రేటింగ్, వ్యూస్ కోసం అధికారుల మీద అభాండాలు వేయవద్దన్న మంత్రి**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మహిళా ఐఏఎస్ అధికారుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా మీడియాలో వచ్చిన కథనాలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓ మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని అన్నారు. కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా మీడియా కథనాలు రాయడం సరికాదని హితవు పలికారు. నల్గొండ జిల్లాలోనే కాదని, చాలా జిల్లాల్లో కలెక్టర్ల బదిలీలు జరిగాయని ఆయన అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే ఈ ప్రక్రియ జరుగుతుందని వ్యాఖ్యానించారు. అధికారుల మీద అభాండాలు వేయడం సరికాదని అన్నారు. రేటింగ్‌లు, వ్యూస్ కోసం కాకుండా, వాస్తవాలు రాయాలని సూచించారు. ఛానళ్ల మధ్య రేటింగ్ పోటీ కోసం అధికారులను, ముఖ్యంగా మహిళా అధికారులను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. కేవలం మంత్రుల పైనే కాదని, ముఖ్యమంత్రిపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విషపూరితంగా మారిన కిడ్స్ సిరప్..

**వాడొద్దంటూ తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ వార్నింగ్**
**అమ్మకాలపై నిషేధం విధించిన అధికారులు**
**రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ఇన్ స్పెక్టర్లకు సూచనలు**
**కల్తీ జరిగిన సిరప్ బ్యాచ్, తయారీ వివరాల వెల్లడి**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పిల్లలకు వాడే సిరప్ కలుషితమై విషపూరితంగా మారిందని తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. ఆల్మంట్ కిడ్ సిరప్ వాడొద్దని రాష్ట్రంలోని తల్లిదండ్రులకు సూచించారు. కలుషితమైన సిరప్ బ్యాచ్ వివరాలను వెల్లడిస్తూ.. ఆ సిరప్ బాటిల్ ఉంటే వెంటనే సమీపంలోని డ్రగ్స్ కంట్రోల్ అథారిటీకి తెలియజేయాలని కోరారు. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కోల్‌కతా నుంచి సమాచారం అందిందని పేర్కొన్నారు. అత్యంత విషపూరితమైన ఇథిలీన్ గ్లైకాల్ ఈ ఆల్మంట్ కిడ్ సిరప్ లో కలిసిందని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు గుర్తించి ఈ మేరకు తెలంగాణ అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో ఆల్మంట్ కిడ్ సిరప్ అమ్మకాలను నిషేధిస్తూ, ఇప్పటికే కొనుగోలు చేసిన తల్లిదండ్రులకు తెలంగాణ అధికారులు హెచ్చరికలు చేశారు. ఇందుకోసం టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు, సహాయ సంచాలకులందరికీ, ఈ ఉత్పత్తి బ్యాచ్‌కు సంబంధించిన అందుబాటులో ఉన్న స్టాక్‌లను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇథిలీన్ గ్లైకాల్ విషపూరిత ప్రభావాల వల్ల కలిగే అనారోగ్యాలకు సంబంధించిన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఆసుపత్రులకు సూచనలు చేశారు. కల్తీ అయిన సిరప్ వివరాలు.. అల్మాంట్-కిడ్ సిరప్ (లెవోసెటిరిజైన్ డైహైడ్రోక్లోరైడ్, మోంటెలుకాస్ట్ సోడియం సిరప్) బ్యాచ్ నెం. ఎఎ-24002 తయారీ తేదీ జనవరి-2025 గడువు తేదీ డిసెంబర్-2026.

# ఇకపై ఏటా ఉద్యోగాల జాతర.. జాబ్ క్యాలెండర్‌పై శ్రీధర్ బాబు ప్రకటన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక హామీ ఇచ్చారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐఐటీ హైదరాబాద్‌లో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియామక ప్రక్రియను వేగవంతం చేసిందని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పటివరకు గ్రూప్స్‌తో సహా వివిధ నోటిఫికేషన్ల ద్వారా సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు గుర్తుచేశారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన 2 లక్షల ఉద్యోగాల భర్తీ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ నియామక ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో జాప్యం జరుగుతోందంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలపై మంత్రి స్పందించారు. గత పదేళ్ల పాలనలో నిరుద్యోగుల సమస్యలను విస్మరించిన వారే ఇప్పుడు తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీలు, న్యాయపరమైన చిక్కులు వంటివి పునరావృతం కాకుండా ఉండేందుకే టీజీపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు. దీనివల్ల నియామక ప్రక్రియలో కొంత జాప్యం జరిగినట్లు కనిపించినా, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి ఏటా ఏ నెలలో ఏ నోటిఫికేషన్ వస్తుంది, పరీక్షలు, ఫలితాల తేదీలతో కూడిన సమగ్ర జాబ్ క్యాలెండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని మంత్రి తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, కేవలం ప్రభుత్వ అధికారిక ప్రకటనలనే విశ్వసించాలని యువతకు ఆయన సూచించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను గుర్తించి భర్తీ చేసే ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



## రవితేజ, నవీన్ పోలిశెట్టి సినిమాల టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఇప్పటికే ప్రభాస్ 'ది రాజా సాబ్జ, చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాలకు టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలు, అదనపు షోలకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' (జనవరి 13 విడుదల), నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' (జనవరి 14 విడుదల) చిత్రాలకు కూడా ఈ సౌలభ్యం కల్పించింది. మెమో జారీ చేసి, టికెట్ ధరలు పెంపునకు అధికారికంగా అనుమతి ఇచ్చింది. ఈ రెండు సినిమాలకు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధర రూ. 50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్సులలో రూ. 75 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే వెసులుబాటు ఇచ్చారు. ఈ పెంచిన ధరలు రిలీజ్ నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. అదనంగా ఎక్స్ ట్రా షోలు కూడా రన్ చేసే అవకాశం ఉంది. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో రవితేజతో కలిసి డింపుల్ హయాతి, ఆషిక రంగనాథ్ నటిస్తున్నారు. కిశోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి ఫన్, ఎమోషన్స్ మిక్స్‌గా రానుంది. 'అనగనగా ఒక రాజు'లో నవీన్ పోలిశెట్టి, మీనాక్ష చౌదరి జోడీగా కనిపిస్తున్నారు. మారి దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ కామెడీ-థ్రిల్లర్ యూత్‌ను ఆకర్షించేలా ఉంటుంది.

## ఆమె చాలా మంది మగ దర్శకుల కంటే ముందున్నారు..

'టాక్సిక్ణ డైరెక్టర్‌ను ఆకాశానికెత్తిన ఆర్జీవీ
యశ్ 'టాక్సిక్ణ టీజర్‌కు అద్భుతమైన స్పందన
దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌పై రామ్ గోపాల్ వర్మ ప్రశంసల వర్షం
స్టైలిష్ యాక్షన్‌తో సినిమాపై భారీగా పెరిగిన అంచనాలు
2026 మార్చి 19న ప్రపంచవ్యాప్త విడుదల కానున్న సినిమా





రాకింగ్ స్టార్ యశ్ కథనాయకుడిగా నటిస్తున్న 'టాక్సిక్ణ సినిమా టీజర్ ఇండస్ట్రీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. నిన్న యఅబశ్రీశ్రీశ్ బఅబశ్రీశ్రీర్త్డే సందఅబశ్రీశ్రీర్భంగా విడుదలైన ఈ టీజర్, సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, టీజర్‌తోనే తన మేకింగ్ స్టైల్‌ను బలంగా పరిచయం చేశారు. ముఖ్యంగా ఒక మహిళా దర్శకురాలు ఇంతటి రా, రస్టిక్ యాక్షన్ కాన్సెప్ట్‌ను తెరకెక్కించడంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు మరింత వేడిని రాజేశాయి. 'టాక్సిక్ణ టీజర్‌ను ప్రశంసిస్తూ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసిన వర్మ, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను ఆకాశానికెత్తేశారు. "ఇది మహిళా సాధికారతకు నిలువెత్తు ఉదాహరణ" అని పేర్కొంటూ, ఇంత పవర్‌ఫుల్ విజువల్స్ సృష్టించడంలో ఆమె చాలా మంది మగ దర్శకుల కంటే ముందున్నారని అన్నారు. ఆమె విజన్‌కు తాను ఆశ్చర్యపోయానని వర్మ వ్యాఖ్యానించారు. టీజర్‌లో చూపిన విజువల్స్ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నాయి. శ్మశానంలో అంత్యక్రియల సన్నివేశం, మాఫియా డాన్‌లు, లగ్జరీ కారులో యశ్ స్టైలిష్ ఎంట్రీ, ఆ వెంటనే జరిగే పేలుడు.. ఈ మొత్తం సీక్వెన్స్‌ను ఎంతో స్టైలిష్‌గా చిత్రీకరించారని మెచ్చుకుంటున్నారు. విధ్వంసాన్ని కూడా ఎంతో ఎలిగెన్స్‌తో చూపించడం గీతూ మేకింగ్‌లోని ప్రత్యేకతగా అభివర్ణిస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌పై భిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు గీతూ మోహన్‌దాస్ ఇండియన్ సినిమాకు కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారని ప్రశంసిస్తుండగా, గతంలో హింసను వ్యతిరేకించిన ఆమె ఇప్పుడు గ్లోరిఫైడ్ వయలెన్స్‌తో సినిమా తీయడంపై కొందరు విమర్శలు చేస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం ఇండస్ట్రీలో ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించడం ఖాయమనిపిస్తోంది. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 2026 మార్చి 19న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకఅబశ్రీశ్రీర్స్ ఇప్పఅబశ్రీశ్రీటికే అధికారికంగా ప్రకటించారు.



## ఇలాంటి ప్రవర్తనను కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా?: సింగర్ చిన్మయి

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ, సమాజానికి సంబంధించిన అంశాలపై తన అభిప్రాయాలను ఎలాంటి భయం లేకుండా స్పష్టంగా చెప్పే వ్యక్తిగా సింగర్ చిన్మయికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా మహిళల హక్కులు, లైంగిక వేధింపులపై చిన్మయి చేసే వ్యాఖ్యలు తరచూ చర్చకు దారి తీస్తుంటాయి. ఇక, ఇటీవల 'దండోరా' ఈవెంట్‌లో శివాజీ హీరోయిన్లపై చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై చిన్మయి తీవ్రంగా స్పందించగా, అనసూయ కూడా అదే స్థాయిలో శివాజీ వ్యాఖ్యలను ఖండిస్తూ సోషల్ మీడియాలో వరుస పోస్టులు చేసింది. దీంతో ఈ వివాదం మరింత ముదిరి, సినీ వర్గాలకే కాదు రాజకీయ వర్గాలకూ విస్తరించి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఓ టీవీ డిబేట్‌లో కాంగ్రెస్‌కు చెందిన మహిళా నాయకురాలు చేసిన వ్యాఖ్యలు మరింత సంచలనంగా మారాయి. దీనిపై తాజాగా చిన్మయి ఘాటు ట్వీట్ చేస్తూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. "టెలివిజన్ చర్చల్లో ఇలాంటి ప్రవర్తనను కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా? లేక ఈ తరహా ఆలోచనలకు పార్టీ ఉన్నత నాయకత్వం మద్దతు ఇస్తుందా?" అంటూ ఆమె ప్రశ్నించింది. ఓ సినిమా ఈవెంట్‌లో నటుడు తన సహనటిపై బూతులు తిట్టిన ఘటన తర్వాత, మహిళల దుస్తులు, నైతికతపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పెద్ద చర్చ మొదలైందని ఆమె గుర్తు చేసింది. దీనిని కొందరు 'ఆందోళన'గా చిత్రీకరించడాన్ని కూడా ఆమె తప్పుబట్టింది. టీవీ ఛానెళ్లలో జరిగిన చర్చల్లో వినిపించిన అసభ్య పదజాలం మీడియా స్థాయిని దిగజార్చిందని చిన్మయి విమర్శించింది. మహిళల దుస్తులపై ఆంక్షలు విధిస్తే లైంగిక వేధింపులు ఆగిపోతాయన్న భావన పూర్తిగా తప్పని అనేక మంది మహిళలు చెబుతున్నా, వాటిని పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొంది. డిబేట్‌లో పాల్గొన్న వ్యక్తి మహిళా కాంగ్రెస్ నాయకురాలేనన్న విషయం మరింత ఆందోళన కలిగిస్తోందని ఆమె వ్యాఖ్యానించింది. "పురుషులు తమను తాము నియంత్రించుకోలేరన్న భావనను బలపరుస్తూ, మహిళల దుస్తులే అత్యాచారాలకు కారణమన్న తప్పుడు సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నారు. ఇది మహిళలపై మాత్రమే కాదు, పిల్లలు, వృద్ధులు, మరణించినవారిపై జరిగిన లైంగిక హింసను కూడా పరోక్షంగా సమర్థించినట్లే" అంటూ చిన్మయి తీవ్రంగా మండిపడింది.